వార్త

04 Sep 2025 - Page 3

# అక్షరాస్యతతోనే ఆర్థిక వ్యవస్థ పటిష్ఠం

## రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ చిన్మయ్‌కుమార్



చెక్కును అందిస్తున్న చిన్మయ్‌కుమార్, బ్యాంకు అధికారులు

**సిద్ధిపేట రూరల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** ఆర్థిక అక్షరాస్యతతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠం అవుతుందని రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ చిన్మయ్‌కుమార్ అన్నారు. నారాయణరావుపేటలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం బ్యాంకు వినియోగదారులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణుల్లో ఆర్థిక నైపుణ్యత లక్ష్యంగా ఆర్‌బిఐ చర్యలు చేపట్టిందన్నారు. ఆర్థిక నైపుణ్యతతో గ్రామీణ మహిళలు సమర్థవంతంగా తమ ఆర్థిక భవిష్యత్‌ను నిర్మించుకోగలుగుతారని తెలిపారు. బ్యాంకు రుణాలు, ఆర్థిక ఉత్పత్తులు,పొదుపు పెట్టుబడులు, ఆర్థిక రక్షణ, బీమా, పెన్షన్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణుల్లో పొదుపు సంస్కృతిపై విస్తృత చైతన్యం చేస్తూ ఆ సొమ్ముకు ముప్పు వాటిల్లకుండా దృష్టి పెడుతున్నట్లు తెలపారు. బ్యాంకర్లు సమస్యలు సృష్టించి ఇబ్బందులకు కలిగిస్తే అందుబాటులో ఉన్న ఫిర్యాదు బాక్సులో ఉత్తరం ముక్క వేయాలన్నారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎం.సుప్రభాత్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గోమతి, యూబిఐ డిజిఎం అరవింద్, యూబిఐ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ హరిబాబు, బ్రాంచ్ మేనేజర్ మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.